ఊరూరా గాంధీ జయంతి

బెల్లంపల్లి : గాంధీ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

బెల్లంపల్లి, అక్టోబర్ 2: మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను అన్ని పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాత జీఎం కార్యాలయ మూల మలుపు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత పూల మాల వేసి నివాళులర్పించారు. ట్రినిటీ పాస్టర్ ఫెలోషిప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వంద పడకల దవాఖాన, సింగరేణి ఏరియా దవాఖాన, అమ్మ అనాథ శరణాలయంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మాధ్యూవ్ జార్జ్, జోషి, త్యాగరాజు, డీ. అర్పణ్, జీ.రవి, సురేశ్, బీ.ఆనంద్, మండలాల పాస్టర్లు పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలోనూ నివాళులర్పించారు. నాయకులు మణిరాంసింగ్, నారాయణ, జీవరత్నం, మల్లయ్య, హరికిషన్ పాండే, శంకరయ్య, కనకయ్య, హాసన్, చంద్రమౌళి, రాయలింగు, రాజయ్య, సదానందం, చంద్రశేఖర్, గణేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కాసిపేటలో ..

కాసిపేట, అక్టోబర్ 2 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ముత్యంపల్లిలో ప్రజాప్రతినిధులు, నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మి, సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు అగ్గి సత్తయ్య, సోమగూడెం(కే)లో సర్పంచ్ సపాట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల మండలంలో..

నెన్నెల,అక్టోబర్ 2 : మండలవ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సర్పంచ్‌లు తోట సూజాత, ఇందూరి శశికళ, పెర్గు బాపు, బోయిని మల్లేశ్, పంజాల లక్ష్మి, సంధ్యారాణి, తిరుపతి రెడ్డి, నవీన్‌గౌడ్, బత్తిని పద్మ, యేస్కూరి లక్ష్మి, కామెర సుధా, మేకల శారద, ఎన్క మల్లేశ్, నీల, శివప్రసాద్, జాడి శంకర్, చీర్ల సత్తమ్మ, ఎంపీటీసీలు సుమలత, తిరుపతి, కమల, కార్యదర్శులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తాండూర్ మండలంలో..

తాండూర్, అక్టోబర్ 2 : మండలంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు నివాళులర్పించారు. సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, అక్టోబర్ 2 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, సర్పంచ్ కే బాపు, సిరాజ్ పోచం, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్ : నివాళులర్పిస్తున్న ఎంపీపీ , ఎంపీడీవో నాయకులు,

వేమనపల్లి : నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నెన్నెల : గొల్లపల్లిలో నివాళులర్పిస్తున్న సర్పంచ్

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బెల్లంపల్లి, అక్టోబర్ 2: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. నాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు జుమ్మిడి నగేశ్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, విజయ, బబిత, తివారి, పాఠశాల కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పాఠశాలకు విరాళం

నెన్నెల,అక్టోబర్2: నెన్నెలలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలకు రామడుగు సుధీర్ తన తల్లి అనసూయమ్మ వర్ధంతి సందర్భంగా రూ.51 వేల విరాళాన్ని మంచిర్యాలలో తన ఇంటికి వచ్చిన హెచ్ఎం ప్రకాశ్ రావ్‌కు సోమవారం అందజేశారు. తన తండ్రి సుగుణాకర్ రావు ఇదే పాఠశాలలో బోధించాడని, స్వగ్రామమైన నెన్నెలలో పాఠశాలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో సాయం అందిస్తున్నట్లు సుధీర్ పేర్కొన్నారు. పాఠశాలకు విరాళం అందించిన సుధీర్‌కు హెచ్ఎం, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

హెచ్ఎం కు విరాళం అందజేస్తున్న సుధీర్

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో రాణింపు

బెల్లంపల్లి రూరల్, అక్టోబర్ 2: బెస్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే సాఫ్ట్‌వేర్ రంగంలో ఎవరైనా రాణించవచ్చని గ్లోబల్ స్పార్క్ టెక్ సొల్యూషన్ కో ఫౌండర్ కొక్కుల ప్రవీణ్‌కుమార్ అన్నారు. బెల్లంపల్లి సీవోఈలో లెర్చర్ ఆఫ్ లైఫ్ కార్యక్రమంలో సోమవారం పాల్గొని ఇంటర్మీడియట్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు ఎంటర్ ప్రెన్యూర్షిప్ అంశాలపై విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానమిచ్చారు. ముందుగా ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అధ్యక్షతన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొక్కుల ప్రవీణ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్, జడ్పీ వైస్‌చైర్మన్ తొంగల సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే రాజ్‌కుమార్, వరమని ప్రమోద్‌కుమార్, అధ్యాపకులు ఎండీ రఫీ, ఆకెనపల్లి రాజేశ్, అల్లూరి వామన్, కౌసర్, స్రవంతి, పొన్నం శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొక్కుల ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, జడ్పీ వైస్‌చైర్మన్ తొంగల సత్యనారాయణ

బాధ్యతల స్వీకరణ

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 2: బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వోగా బన్సీలాల్ ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పని చేసిన టీ శంకరయ్యను ఐజీకి అటాచ్ చేశారు. ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన బన్సీలాల్ గతంలో భీమినీ, కాసిపేట, ఇంద్రవెల్లి మండలాల ఎస్ఐగా పని చేశారు. మంచిర్యాల రైల్వే ఇన్‌స్పెక్టర్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం రామగుండం కమిషనరేట్ లోని స్పెషల్‌బ్రాంచ్ (ఎస్‌బీ)లో పనిచేస్తున్న ఆయనను బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా నియమించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ నెల 6 న సమావేశం

బెల్లంపల్లి రూరల్, అక్టోబర్ 2: ఈనెల 6 న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

ఆయూష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

ఆయూష్మాన్ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నెన్నెల,అక్టోబర్2 : గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సర్పంచ్ పంజాల లక్ష్మి గ్రామస్తులకు ఆయూష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులను సోమవారం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ కార్డుల ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచితంగా చికిత్స అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలోఎక్కడైనా ఈ కార్డు ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. గ్రామంలో 85 శాతం మందికి ఈ కార్డులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, వార్డు సభ్యులు , బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాగర్‌గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి ఖోఖో ఎంపిక పోటీలు

తాండూర్, అక్టోబర్ 2 : జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 4న మండలంలోని రేచిని హైస్కూల్‌లో అండర్-14 బాల బాలికల జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్, ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పీ పరిమళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేచిని హైస్కూల్ పీఈటీ పాశం శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. పోటీలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రేచిని హైస్కూల్ పీఈటీ సెల్ నంబర్ 7013215594కు తెలపాలని, అక్టోబర్ 4న ఉదయం 9 గంటలకు రేచిని హై స్కూల్‌లో రిపోర్ట్ చేయాలని, మధ్యాహ్నం భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు.

అన్నదానం

బెల్లంపల్లి, అక్టోబర్ 2: అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. దాత మంతెన నర్సమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వైష్ణవి, శివ, హ్రిదాన్స్, హిమాన్స్ సహకారంతో భోజనం అందించారు. కార్యక్రమంలో అమ్మ ఒడి బ్రాంచ్ మేనేజర్ హన్మాండ్ల మధూకర్, సభ్యులు సువర్ణ, అమూల్య, తిరుమలాచారి, రంగ సురేశ్, ప్రభాకర్, యూసుఫ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ప్రజలు